కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 23: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ప్రధాని మోదీ కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిళ్లకంటి సూర్య అన్నారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మేడే వేడుకల కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. నిరంతరం పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మతాల మధ్య చిచ్చుపెట్టడం మానివేయాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి కార్మికుల సంక్షేమం కోసం వేతన చట్టాలను తీసుకొచ్చి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. భాస్కర్‌రెడ్డి, సంపత్ కుమార్, బలరాం, ప్రసాద్ పాల్గొన్నారు.

వేసవి సెలవుల్లో సమయాన్ని వృథా చేయొద్దు

దంతాలపల్లి, ఏప్రిల్ 23: వేసవి సెలవుల్లో విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా చదువుపై దృష్టి పెట్టాలని దంతాలపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం వేణుమాధవ్ రెడ్డి అన్నారు. విద్యా సంవత్సరం చివరి రోజు విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సెలవుల్లో పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదువుపై దృష్టి సారించేలా చూడాలన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ ఎంతో అవసరమని తెలిపారు. దాట్ల, పెద్దముప్పారం, కుమ్మరికుంట్ల పాఠశాలల్లో తల్లిదండ్రుల్లో కూడా సమావేశాలు నిర్వహించారు. పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

కేసముద్రం, ఏప్రిల్ 23: ప్రతి విద్యార్థి క్రమశిక్షణ అలవర్చుకొని పట్టుదలతో చదువాలని నర్సింహులగూడెం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేశ్ అన్నారు. మంగళవారం పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. విద్యార్థులకు మహనీయుల జీవిత చరిత్ర పుస్తకాలు, డిక్షనరీలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు పుస్తకాలు చదవడాన్ని అలవాటుగా చేసుకోవాలన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున బయటకు వెళ్లవద్దని సూచించారు. ఉపాధ్యాయులు ప్రభాకర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాఠశాలకు సామగ్రి అందజేత

నర్సింహులపేట, ఏప్రిల్ 23: ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు మంగళవారం కేసముద్రం మండలం అర్పనపల్లి గ్రామానికి చెందిన మిడ్‌వెస్టు గ్రానైట్ ప్రైవేట్ కంపెనీకి చెందిన సీజీఎం పీవీ శివ ప్రసాద్ ఆధ్వర్యంలో రూ.2.80లక్షల విలువైన సామగ్రి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందించేందుకు తమ వంతుగా సహకరిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలకు 30 బేంచీలు, 6 గ్రీన్ బోర్డులు, 2 వాటర్ ప్యూరీ ఫైర్, 10 కుర్చీలు, 2 బీరువాలు, అందించారు. విద్యార్థులకు, పాఠశాలకు అవసరమైన వస్తువులు అందించడంపై ఉపాధ్యాయులు శివప్రసాద్‌ను సన్మానించారు. మిడ్‌వెస్టు గ్రానైట్ ప్రైవేట్ కంపెనీ మేనేజర్ శ్రీపాల్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, వినయ్‌రెడ్డి, హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు విష్ణువర్ధనరెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

సత్ఫలితాల సాధనే లక్ష్యం

డోర్నకల్, ఏప్రిల్ 23: వచ్చే రెండేళ్లలో డోర్నకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్నత విద్యా ప్రమాణాలు, సత్ఫలితాలు సాధనే లక్ష్యంగా వినూత్న ప్రణాళిక రూపొందించినట్లు ప్రధానోపాధ్యాయుడు నరసింహారావు అన్నారు. మంగళవారం డోర్నకల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల సామాజిక ఆర్థిక విద్య స్థాయిపై ఈ నెల 24నుంచి 27 వరకు ఇంటింటా సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో విద్యార్థులు అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు పాల్గొంటారని తెలిపారు. విద్యార్థి సంక్షేమ నిధిగా ఉపాధ్యాయులు దాతల సహకారంతో రూ.32వేలు విరాళం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు అప్పిరెడ్డి, మంజులత, రమేశ్, అమీన, వసంత రాణి, సురేశ్‌బాబు, బిచ్చు, దమయంతి, కృపాకాంత, రాం నాయక్, శేషుకుమారి, భవాని, కమల పాల్గొన్నారు.

ఇద్దరిపై కేసు నమోదు

గార్ల, ఏప్రిల్ 23: చింతచెట్టు విషయంలో ఇద్దరి వ్యక్తులపై గార్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్లు ఎస్సై జీనత్ కుమార్ మంగళవారం తెలిపారు. పాత పోచారం గ్రామానికి చెందిన తత్తూరి శివకుమార్ తన ఇంటి వైపు ఉన్న చింతచెట్టు కొమ్మలు తొలగించే విషయంలో పప్పుల సురేందర్ మధ్య గొడవ జరిగింది. దీంతో శివకుమార్‌పై గొడ్డలి, కర్రలతో దాడి చేశారు. శివ కుమార్ ఫిర్యాదు మేరకు సురేందర్, తల్లి ముత్తమ్మపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, **CHINTALAPUDI CHAITHANYA BHARATHI** (New Name), previously called **BURRI CHAITHANYA BHARATHI** (Old Name), and residing at # H.No. 6-2-79, Kakaji Colony, Hanamkonda, Warangal-506001. NTW-14394

★I, **MITTAPALLY SREEDHAR SWAMY** (New Name), previously called **MITTAPALLY SREEDHARA SWAMY** (Old Name), and residing at # H.No. 3-16-197/6/C/2, Akshara Colony, Road No 6, Opp: Disha Akshara Nilayam, Peddammagadda, Warangal-506007. NTW-14395

WANTED

jobs Apply Now!

★Wanted PRO's for degree College admissions (22 years Experience College). Contact Immediatly. Cell: 8121554649 NTW-323199

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్. 6K. Ph: 9640258899, 9640468899. NT-311831

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618

WARANAGAL 9182777556 9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777554

JANGAON - 9182777565

యువతను మత్తు పదార్థాలకు దూరం చేద్దాం

ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

మహబూబాబాద్, ఏప్రిల్ 23: నేటి యువతను మత్తు పదార్థాల నుంచి కాపాడుకుందామని మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పోలీస్ అధికారులకు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని టౌన్ పోలీస్‌స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో గంజాయి, కల్తీ కల్లు వినియోగంపై జరిగే అనర్థాలపై రూపొందించిన వాల్ పోస్టర్‌ను ఎస్పీ ఆవిష్కరించి మాట్లాడారు. కల్తీ కల్లు వినియోగం వల్ల వ్యక్తులతో పాటు సమాజానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. గంజాయి అక్రమ రవాణా, వినియోగించే వారిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. కల్తీ కల్లు, గంజాయి విక్రయాలకు పాల్పడితే టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. గంజాయి మహమ్మారి యువతను పట్టి పీడిస్తోందని, దాన్ని అంత మొందించే వరకు అధికారులు కంటి మీద కునుకు లేకుండా విస్తృతంగా పని చేయాలన్నారు. గంజాయి వినియోగంతో కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని, గంజాయి నిర్మూలనకు ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించాలని సూచించారు. గంజాయి, కల్తీ కల్లు వినియోగంపై సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. కార్యక్రమంలో జోగుల చెన్నయ్య, టాస్క్‌ఫోర్స్ డీఎస్పీ గండ్రాతి మోహన్, సైబర్‌క్రైమ్ డీఎస్పీ శ్రీనివాస్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, మరిపెడ సీఐ హతీరాం, తొర్రూరు సీఐ సంజీవ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

ఎంబీబీఎస్ విద్యార్థినికి సన్మానం

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 23: పాఠశాల దశలోనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని అనంతారం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అమరావతి అన్నారు. మంగళవారం పాఠశాలలో చదవిన విద్యార్థిని గాయత్రి ఎంబీబీఎస్ పట్టా పొందిన సందర్భంగా ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆదర్శ పాఠశాలలో చదవి వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాల ఎంబీబీఎస్ పూర్తి చేసిందని, విద్యార్థులు గాయత్రిని ఆదర్శంగా తీసుకొని తమ కలను సాకారం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థిని గాయత్రిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

భగవద్గీత పుస్తకాలు పంపిణీ చేస్తున్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు

మినీ భగవద్గీత పుస్తకాల పంపిణీ

బయ్యారం, ఏప్రిల్ 23: హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ దవాఖాన నుంచి బస్టాండ్ సెంటర్‌లోని రామాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. పుర వీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం రామాలయంలో పూజలు చేసి మినీ భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు నరేందర్, ఉపేంద్రచారి, సతీశ్‌కుమార్, ప్రసాద్, నవీన్, సురేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

రక్షిత | ఎదులూరి లక్ష్మి | శ్రీవేక్ సిద్ధార్థ | సృజన్‌కుమార్

కురవి(సీరోలు), ఏప్రిల్ 23: రాష్ట్రస్థాయి అండర్-18 బాస్కెట్‌బాల్ పోటీలకు సీరోలు మండలంలోని చింతపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం బీ శంకర్ తెలిపారు. ఏ వర్షిత్, వీ మహేశ్వరి, డీ శ్వేత, బీ సౌమ్యశ్రీ, డీ దీప్తిక ఈ నెల 25 నుంచి 28 వరకు హైదరాబాద్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. మంగళవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన సమావేశంలో హెచ్ఎం మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తున్నదని, అవకాశాన్ని అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయుడు పిల్లి కమల్‌కిశోర్‌ను అభినందించారు.

గార్ల క్రీడాకారుల ఎంపిక..

గార్ల: జిల్లా కేంద్రంలో ఇటీవల జరిగిన బాస్కెట్‌బాల్ పోటీల్లో గార్ల మండల కేంద్రానికి చెందిన ఐదుగురు క్రీడాకారులు ఎంపికయ్యారు. అండర్-18 విభాగంలో మండల కేంద్రానికి చెందిన కాముని రక్షత, ఎదులూరి లక్ష్మి, శ్రీవేక్ సిద్ధార్థ, ఉప్పరి దనుశ్ సిద్ధార్థ, ఆబర్ల సృజన్ కుమార్ ఎంపికయ్యారు. వీరు ఈనెల 24న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. మంగళవారం ఎస్సై జీనత్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ దుర్గా ప్రసాద్ క్రీడాకారులను అభినందించారు.

విద్యార్థులతో హెచ్ఎం శంకర్, పీఈటీ

జాతీయస్థాయి రగ్బీ పోటీలకు రాజోలు విద్యార్థిని..

మమతను అభినందిస్తున్న హెచ్ఎం రవికుమార్

కురవి: జాతీయస్థాయి అండర్-17 రగ్బీ పోటీలకు రాజోలు పాఠశాల విద్యార్థిని ధరావత్ మమత ఎంపికైనట్లు హెచ్ఎం అల్ల రవికుమార్, వ్యాయామ ఉపాధ్యాయుడు దార్ల సునీల్ తెలిపారు. 2023 అక్టోబర్‌లో తొర్రూరు ఎన్‌వీఆర్‌ఆర్ క్రీడా మైదానంలో జరిగిన అండర్ -17 బాల, బాలికల రగ్బీ పోటీల్లో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందని, ఈనెల 24 నుంచి 30 వరకు మహారాష్ట్ర-పుణేలో జరిగే పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం విద్యార్థిని మమత, పీఈటీ సునీల్‌ను ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

దంతాలపల్లిలో క్రేన్ తగిలి కిందపడిపోయిన తెలంగాణ తల్లి విగ్రహం, తిరిగి ఏర్పాటు చేసిన దృశ్యం

ధ్వంసమైన తెలంగాణ తల్లి విగ్రహం

దంతాలపల్లి, ఏప్రిల్ 23: మండల కేంద్రంలో ఉద్యమ సమయంలో ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు వెళ్లే ప్రధాన రాహదారి కూడలి వద్ద తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఓ వ్యాపారి రెడీమేడ్ ఇల్లును ఏర్పాటు చేసుకుంటున్న క్రమంలో క్రేన్ తగిలి విగ్రహం విరిగి కింద పడిపోయింది. అనంతరం ఆ విగ్రహాన్ని యథావిధిగి అదే స్థలంలో ఏర్పాటు చేశారు.

ప్రతాప్‌రెడ్డి సేవలు అభినందనీయం

పెద్దవంగర, ఏప్రిల్ 23: విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడంతోపాటు ఉపాధ్యాయ సమస్యలపై ఎప్పటికప్పుడు ఉద్యమం చేసే ప్రతాప్‌రెడ్డి సేవలు మరువలేనివని కాంప్లెక్స్ హెచ్ఎం విజయకుమార్ అన్నారు. చిన్నవంగర ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న పాకనాటి ప్రతాప్‌రెడ్డి పదవీ విరమణ కార్యక్రమం మంగళవారం కాంప్లెక్స్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెచ్ఎం కుమార్ మాట్లాడుతూ 33 ఏండ్లుగా వృత్తినే దైవంగా భావిస్తూ, అంకితబావంతో పనిచేస్తూ ఎందరో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారని, ప్రతాప్‌రెడ్డి సేవలు అభినందనీయమని అన్నారు. అనంతరం టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సోమరపు ఐలయ్య, మండలాధ్యక్షుడు చిక్కాల సతీశ్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ ఉపాధ్యాయ ఉద్యమాలకు, టీపీటీఎఫ్ సంఘానికి తీరని లోటు అన్నారు. వారి భావి జీవితం ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. నాతో పనిచేసిన ఉపాధ్యాయుల స్ఫూర్తితో విధులు నిర్వహించానని, నేను పుట్టిన గ్రామంలో ఉద్యోగ విరమణ పొందడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ కస్తూరి నరేశ్, యూటీఎఫ్ మండల అధ్యక్షుడు గుర్రం శేఖర్, వివిధ సంఘాల బాధ్యులు సోమయ్య, ప్రభాకర్‌రెడ్డి, వెంకన్న, జనార్దన్, ఆంజనేయులు, మురళి, మధుసూదన్, రంజిత్, భీమానాయక్, పల్లవి పాల్గొన్నారు.

మహబూబాబాద్‌కు తరలి వెళ్తున్న నాయకులు

కవిత నామినేషన్‌కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

దంతాలపల్లి, ఏప్రిల్ 23: మహబూబాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు వెళ్లిన మాలోత్ కవితకు సంఘీభావం తెలిపేందుకు మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం జిల్లా కేంద్రానికి తరలి వెళ్లారు. వారిలో పార్టీ మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు, నాయకులు వొలాద్రి మల్లారెడ్డి, కిశోర్ కుమార్, రాములు, రామకృష్ణ, చంద్రమౌళి, రామ్మూర్తి, వీరస్వామి, వెంకన్న, సుధాకర్‌రెడ్డి, సురేశ్ ఉన్నారు.

చికిత్స పొందుతూ ఇద్దరు మృతి

కొమురమ్మ (ఫైల్)

నర్సింహులపేట/ మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 23: పురుగుల మందు తాగిన ఇద్దరు చికిత్స పొందుతూ మృతి చెందారు. నర్సింహులపేట మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో ఒంటరితనం భరించలేక కొమురమ్మ, మహబూబాబాద్ రూరల్ మండల పరిధి లక్ష్మాతండాలో భార్య లేదని మనస్తాపం చెందిన రమేశ్ ఆత్మహత్యకు పాల్పడగా, దవాఖానల్లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. నర్సింహులపేట ఎస్సై జీ సతీశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొమ్ములవంచ గ్రామానికి చెందిన ఓర్సు కొమురమ్మ (52) తన భర్త వెంకన్న 6 ఏళ్ల క్రితం చనిపోయాడు. జీవనం కోసం ముగ్గురు కుమారులు వేర్వేరుగా ఉండడంతో ఇతర జిల్లాలో ఉంటున్నారు. ఒంటరితనం భరించలేక మనస్తాపం చెంది ఈ నెల 17న ఇంట్లో ఉన్న కలుపు మందు తాగింది. బంధువులు గమనించి చికిత్స కోసం 108 వాహనంలో జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి కుమారుడు యాకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

లక్ష్మాతండాలో రమేశ్..

మనస్తాపంలో పురుగుల మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందాడు. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మండల పరిధిలోని లక్ష్మాతండాకు చెందిన భూక్యా రమేశ్(29) రోజువారీ కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నాడు. ఇటీవల ఆరోగ్యం సరిగా లేదని, తన భార్య రేణుక పుట్టింటికి వెళ్లింది. భార్య లేదని మనస్తాపం చెంది ఈ నెల 10న రమేశ్ పురుగుల మందు తాగాడు. స్థానికులు గమనించి వెంటనే దవాఖానకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య రేణుక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

జయ్యారంలో ఆయిల్‌పామ్ తోట దగ్ధం

చిన్నగూడూరు, ఏప్రిల్ 23 : ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని ఆయిల్‌పామ్ తోట దగ్ధమైన ఘటన మండలంలోని జయ్యారం గ్రామంలో మంగళవారం జరిగింది. బాధిత రైతు ఎర్రోజు రాజు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ శివారులో తనకున్న మూడున్నర ఎకరాల్లో మూడేళ్ల క్రితం ఆయిల్‌పామ్ వేసినట్లు తెలిపారు. వచ్చే సంవత్సరం కాపునకు వస్తుందని, ఈ క్రమంలో తోటలో మంటలు చెలరేగడంతో గ్రామస్తులు గుర్తించి సమాచారం అందించారన్నారు. అక్కడికి వెళ్లేసరికి చెట్లు నీరందించేందుకు ఏర్పాటు చేసిన డ్రిప్ పైపులు పూర్తిగా కాలిపోయాయని, వెంటనే అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేసినట్లు పేర్కొన్నారు. సుమారు రూ.లక్ష నష్టం జరిగిందని బాధితుడు బోరున విలపించాడు. తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాడు.

విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

చిన్నగూడూరు, ఏప్రిల్ 23: ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఆజాద్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రగతిపత్రాలు అందించారు. అనంతరం ఉపాధ్యాయులు, పేరెంట్స్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య, నాణ్యమైన వసతులతో విద్యాబోధన అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ పాంత్ర విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం రవికుమార్, ఉపాధ్యాయులు లలిత, రెహమాన్, నాగేశ్వర్‌రావు, సతీశ్‌రెడ్డి, రేణుకాదేవి, శ్రీనివాస్‌రెడ్డి, రఘుపతి, శ్రీనివాస్, పుష్పలీల ఉన్నారు.

సిమ్ కార్డులు అందిస్తున్న ఎస్ఐ రాందాస్

సిమ్ కార్డుల పంపిణీ

నెల్లికుదురు, ఏప్రిల్ 23: పాఠశాలలకు సంబంధించిన ఆన్‌లైన్ పనుల నిర్వహణకు ప్రభుత్వం సిమ్ కార్డులను పంపిణీ చేసినట్లు మండల నోడల్ ఆఫీసర్ ఏ రాందాస్ తెలిపారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో మంగళవారం జియో 4జీ పోస్ట్‌పెయిడ్ సిమ్ కార్డులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. పాఠశాల నిర్వహణలో భాగంగా విద్యార్థుల సంఖ్య, మధ్యాహ్న భోజనం, యూనీఫామ్ డిస్ట్రిబ్యూషన్ యూడైస్ ప్లేస్, పాఠ్యపుస్తకాల పంపిణీ తదితర ఆన్‌లైన్ పనుల కోసం 2023 సంవత్సరంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు ప్రభుత్వం ట్యాబ్‌లను పంపిణీ చేసింది. వాటిలో ఇంటర్నెట్ సౌకర్యం కోసం ప్రస్తుతం ఆ ట్యాబ్‌లకు జియో సిమ్ కార్డులను అందించినట్లు పేర్కొన్నారు. మండలంలోని 14 ప్రాథమికోన్నత, 34 ప్రాథమిక పాఠశాలలకు సిమ్ కార్డులు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఉన్నత పాఠశాలల్లో ఆన్‌లైన్ పనుల నిర్వహణకు గతంలో నుంచి కంప్యూటర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ట్యాబ్‌లను సక్రమంగా సద్వినియోగం చేసుకొని పాఠశాల నిర్వహణ ఆన్‌లైన్ పనులను ఎప్పటికప్పుడు సైట్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, బొమ్మరాతి సాయిలు, లింగారెడ్డి, సురేశ్‌రెడ్డి, మండల ఎంఐఎస్ కోఆర్డినేటర్ మస్కపురి సుధాకర్, సీఆర్పీలు బైరు కవిత, జంపాల కవిత, ధరావత్ రవి, కంప్యూటర్ ఆపరేటర్ హెచ్ ఉపేందర్ పాల్గొన్నారు.

రైళ్లలో సాధారణ బోగీలను పెంచాలి

తొర్రూరు, ఏప్రిల్ 23: ప్రతి రైలులో సాధారణ బోగీలను ఐదుకు పెంచాలని రైలులో సాధారణ బోగీల సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. దేశవ్యాప్త ఉద్యమ కార్యక్రంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో సాధన కోర్ కమిటీ సభ్యుడు వన్నాల సాగర్ ఆధ్వర్యంలో కోటి ఉత్తరాల కార్యక్రమం నిర్వహించారు. ఐదు సాధారణ బోగీల సాధన కోసం ప్రధానమంత్రికి దేశవ్యాప్తంగా కోటి ఉత్తరాల ద్వారా గాంధీ మార్గంలో ఉద్యమం చేపట్టామని, వివిధ ప్రాంతాల్లో ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ సుమారు 30కోట్ల మంది రైళ్లల్లో ప్రయాణిస్తున్నారని, జనరల్ బోగీలు సరిపడా లేకపోవడంతో సామాన్యుల పరిస్థితి దయనీయంగా, అగమ్య గోచరంగా ఉందన్నారు. సీనియర్ సిటిజన్స్ ఉత్తరాలు రాసి పోస్ట్ డబ్బాలో వేశారు. కార్యక్రమంలో వం గా అమరేందర్, చంద రాజు, లాడెన్ వెంక న్న, సుంకా సందీప్, బొమ్మడి రమేశ్, శ్రీనివాస్, రామయ్య, సునీల్‌నాయక్ 200 మం ది ఉత్తరాలు రాసి పోస్ట్ చేశారు.

సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

గార్ల, ఏప్రిల్ 23: కేరళ సీఎం పినరయి విజయన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేరళ సీఎం విజయన్‌ను విమర్శించే స్థాయి రేవంత్‌రెడ్డికి లేదన్నారు. కేరళ రాష్ట్రంలో ఆదర్శ పాలన అందిస్తున్న విజయన్‌పై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నోటికి వచ్చినట్లు మాట్లాడితే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, రేవంత్‌రెడ్డిక